4. నేటి పాతములయందు – నిర్భయముగ – దాటివెలసి యుందు = సూటిగ నీదు ఱెక్కల – చాటుగను నిలుపు మనుచు – నీటుగా నెల్లవార – నిత్యము ప్రేమనేల ॥లేచి॥

## 48 ఉదయగీతి

రా – ఆనందభైరవి (చాయ: ఎందుకు మరచితివి) తా – త్రిపుట

స్తోత్రము స్తోత్రము ఓ దేవా – ఈ వేకువనే – స్తోత్రము జేతుము మా దేవా = రాత్రియందున మమ్ము రక్షించి గాపాడి – ధాత్రి మరియొక దినముఙ – దయతో నిచ్చిన దేవా॥

1. పాపశోధనలనుండి – ప్రభువా మమ్ము కాపాడి బ్రోవుమయ్య = ఏ పాపము మమ్మున్ – ఏల నియ్యకుండ – మాపు రేపులుమమ్ము – మనిపి బ్రోవుమయ్య॥
2. కన్న తండ్రికంటెను – కనికరమున – కాపాడెడి మా దేవా = అన్న దమ్ములవలె మే మందరిని ప్రేమించి – మన్ననతో నీదినము – మన నియ్యుమో దేవా॥
3. పితా సుతా శుద్ధాత్మ – లనెడి దేవా – ప్రీతితో గావుమయ్యా = నీతిమార్గములందు నిరతము మముగాచి – ఖ్యాతిగా నీకొరకు బ్రతుకనిమ్మో దేవా॥

– బన్యన్ జోసఫ్

# సాయంతనారాధన

## 49 సాయంతన సమర్పణము

రా – నాథనామక్రియ తా – ఆది

వినవే నా వినతి నివేదన దయ – వెలయఁగ నో ప్రభువా = నిను శర ణొందితి ననుఁ గుశలంబున – నునుపవె యో ప్రభువా ॥వినవే॥

1. నిర్మల గతి సంధ్యా కాలంబున –నీ స్తవ మగు ప్రభువా = [1]ధర్మదీప్తి నా కొసఁగి చేయు – [2]దీప్తవంతునిగ నన్ను ॥వినవే॥

---

[1]పరిశుద్ధమైన వెలుఁగు. [2]వెలుఁగుగలవానిగా.



2. నీ మహదాశ్రయ మొసఁగి దుర్గతిని – నేఁబడకుండఁగను = నా మది [1]తన్వాది సమస్తముతో – ననుఁ గావవె ప్రభువా ॥వినవే॥
3. ఎన్ని దినంబులు జగతి నున్న నీ – కన్న వేరే గలవా = పన్నుగ మది నీ [2]పద సంగతమై – యున్నది రేవగలు ॥వినవే॥
4. పాప కరుండను నే [3]సుకృతా – పాది కర్మ మెఱుఁగ = నీ పాద [4]సరోజము నా కొసఁగుము – నాపై నీ కృపఁ జెలఁగ ॥వినవే॥
5. నీ కొరకై నా మనము దృఢంబౌఁ – గాక యేసు ప్రభువా = నాకుఁ బిశాచముచే భ్రమ జన్మము – గాకుండఁగ నేలు ॥వినవే॥

– మిక్కిలి సమూయేలు

## 50 సాయం ప్రార్థన

రా – మధ్యమావతి తా – ఆది

దేవ నీకు స్తోత్రము – ఈ రాత్రిలో – నీ వెలుఁగు దీవెనకై = కావుము నన్నిప్పుడు – రాజుల రాజా – ప్రోవు రెక్కల నీడలో ॥దేవ॥

1. పూని యేసుని పేరిటన్ – మన్నించుము – కాని పనులను జేసినన్ = నేను నిదురపోవక – ముందే సమా – ధాన మిమ్ము నాకు ॥దేవ॥
2. చావు నొందుట కెన్నడు – భీతి లేక – జీవింప నేర్పించుము = జీవ పునరుత్థానము – లో మహిమతో – లేవ మడియ నద్భుము ॥దేవ॥
3. నేను జీఁకటి నిద్రను – రోయుచుఁ దుద – లేని దినంబునందు = మానకుండగ దూతలన్ – గూడి చేయ – గాన మెప్పుడు గల్గునో ॥దేవ॥

– మత్తయి సమూయేలు

## 51 సాయంతన స్తవము

రా – శంకరాభరణము (చాయ: విమల హృదయ) తా – త్రిపుట

దినము గతియించెను – దిననాథుఁడ పరాద్రి – వెనుకడాఁ గె – నిఁ కమా – మునిమాపు సంస్తవముఁ గొనుము సంప్రీతిమై – ఘనుఁడ దేవా ॥ దినము॥

---

[1]శరీరము మొదలైన. [2]పాదములతో గూడుకొనునది. [3]సత్కార్యములను పుట్టించు. [4]పద్మము.